నిప్పురవ్వలు-నీలిమెరుగులు

గత నెలలో నాగేశ్వరరావు తన బృందంతో బందరు, విజయవాడలకు వెళ్ళి నాటకాలు ప్రదర్శించి బందరు నోబుల్ కాలేజీ సహాయార్థం దాదాపు అయిదువేల రూపాయల ఆర్జించి యిచ్చి వచ్చాడు. అగ్నిప్రమాద బాధితుల కోసం ఒక రెండున్నర వేలు వసూలు చేశాడట. బందరు ప్రదర్శన సందర్భంగా మాట్లాడుతూ తెలుగు చిత్రాల్లో ప్రమాణాలు పడిపోతున్నందుకు బాధ పడ్డాడట! ఆ ప్రమాణాల పరిరక్షణలో అతడు చేయగలిగిందేముంది పాపం అనుకుని విని పూరుకుని చప్పట్లు కొట్టి వుంటారు సభికులు! తన ఆరోగ్యం చాలా మంచిదనీ తన కెప్పుడూ తల నొప్పి కూడా రాదనీ, తన భార్యకైనా వస్తుందిగాని తనకెన్నడూ ఎరగననీ కూడా చెప్పాడట! ఇది కేవలం వ్యక్తిగత విషయం. వ్యక్తిగతాలు తమలాటి వాళ్ళు సభల్లో మాట్లాడితే ఎంతో పత్రికలవారు పత్రికల్లో వ్రాసినా అంతే. తనకు తలనొప్పి కూడా రాదని తను చెప్పకుంటే వ్యక్తిగతం కాకుండా- తనకు తలనొప్పి వస్తుందని పత్రికల్లో వ్రాస్తే వ్యక్తిగతమైనట్లు బాధ పడిపోతూ వుంటారు సినిమావాళ్ళు. తమకు తల నొప్పి కూడా రాకపోవడం ప్రజలకెంత అవసరమో వచ్చినప్పుడు వచ్చిందన్న విషయాన్ని తెలుసుకోవాలనుకోవడం కూడా వారి కంతే అవసరమని గుర్తించరు వీరు. పబ్లిక్ ఫిగర్స్‌గా బ్రతికే వారి మంచి చెడ్డలన్నీ ప్రజలకు తెలుస్తూ వుండాలన్న ప్రాథమికమైన యీ చిన్న సత్యాన్ని తనకు "తలనొప్పి కూడా రాద"ని చెప్పకుంటూ ఒప్పుకున్నాడు నాగేశ్వరరావు. సంతోషం. నాగేశ్వరరావును ఎవరూ ఏనాడూ జబ్బు మనిషి అని అనుకోలేదు. ఎవరూ రాయలేదు. అయినా ఆయన ఎందుకంత గట్టిగా చెప్పాల్సి వచ్చిందో విచారించవలసిన విషయమే! పోతే "తలనొప్పి తన భార్యకైనా వస్తుందే"గాని-అనడంలో మరో ఔచిత్యమూ సత్యమూ కూడా వున్నాయి. అప్పుడప్పుడు ఆయన మొత్తం పరిశ్రమకే తలనొప్పి తెప్పిస్తుంటాగా లేనిది-యింట్లో వుండే భార్యకెందుకు తేలేడు గనుక! ఆవిడకు రోజూ వస్తూనే వుండి వుంటుంది పాపం!

• • •


శ్రీ విశ్వేశ్వరరావు నిర్మిస్తున్న భారత్ వారి 'భక్తపోతన' పూర్తయిపోయింది. విడుదలకు ఎదురు చూస్తోంది. పల్నాటియుద్ధం వెళ్ళిన నాలుగు మాసాలు తిరక్కుండానే మరో బడా బడా తారాగణం నటించిన యీ చిత్రం వస్తోంది రామినీడు దర్శకత్వం నుంచి. పూర్వం వచ్చిన భక్తపోతన కేవలం పోతన జీవిత చిత్రణ. యీ చిత్రంలో కవిసార్వభౌముడి (శ్రీనాథుడు) జీవితం కూడా సైడ్ బై సైడ్‌గా నడుస్తుంది. ఇదో ప్రత్యేకత. తమ తమ కావ్యాలను "ఇమ్మను జేశ్వరాధముల కమ్మ"ని భీష్మించుకుని కూర్చున్న పోతన జీవితానికీ, మనుజాధిపుల మన్నన లందుతూ సుందర రమణీమణుల కేళీ విలాసాల్లోనే జీవితాన్ని చరితార్థం చేసుకోవాలనుకున్న శ్రీనాథుని జీవితానికీ ఏర్పడ్డ ఘర్షణలూ గమ్యాలూ యీ 'భక్తపోతన' చిత్రం యితివృత్తం కావడం గమనీయం. భిన్న ప్రవృత్తులు గల యిద్దరు మహాకవుల మార్గాలూ గమ్యాలూ ఫలితాలూ చూపబూనడం నిర్మాతల, దర్శకుడి ఔచిత్యవంతమైన అభిరుచికి నిదర్శనం అనిపిస్తుంది. పోతనగా గుమ్మడీ, శ్రీనాథుడుగా రంగారావూ పోటీపడి వుంటారు గనుక పాత్రలు రెండూ రెండే గనుక యిది చూడ ముచ్చటైన చిత్రం కాకపోదు. పద్మిని హొయలూ శృంగారాలూ, కె. ఆర్. విజయ, వాసంతి, దేవిక వగరాల విలాస విన్యాసాలూ, సావిత్రి, అంజలి నగారాల హొయలూ నిండుగా సమకూడిన 'భక్తపోతన' శ్రీ విశ్వేశ్వరరావును పరిశ్రమలోని పలువురు నిండైన నిర్మాతలలో ఒకడుగా చేస్తుందని ఆశిద్దాం. ఈ పరిశ్రమలో కల్లా కపటం లేకుండా ఎప్పుడూ నవ్వుతూ వుండే నిర్మాత యింతవరకూ ఒక్క పి. ఏ. పి. సుబ్బారావే అనిపిస్తుంది చూసినవారికి. శ్రీ విశ్వేశ్వరరావు కూడా అంత నిండైన నవ్వు ముఖం గలవాడే గనుక యీ రెండో నవ్వుముఖం కూడా మనమధ్య (పరిశ్రమలో) పది కాలాలు నిలుస్తుందనే అనిపిస్తోంది.

• • •

మార్కాపురంలో కాలేజీ సహాయార్థం శ్రీ ఎన్. టి. ఆర్. కూడా యీ మధ్య తన బృందంతో తరలివెళ్ళి నాటక ప్రదర్శనలు యిచ్చి సుమారు రెండున్నర లక్షలు సేకరించి యిచ్చి వచ్చారు. హీరోలమధ్య వైరుధ్యాలు పరిశ్రమకు లాభదాయకమో నష్టదాయకమో అటుంచితే యిద్దరి పోరాటం యీ విధంగా దేశ సౌభాగ్యానికి పోటీగా కొనసాగుతూ వుండడంలో ముచ్చటగానే వుంది. ఎన్. టి. ఆర్.తో యిలాటి ప్రదర్శనలకు తరలిపోయే కళాకారులకూ సాంకేతికులకూ నిజంగా ఒకో పండుగ మాదిరే అనిపిస్తోంది. రామారావు ఎంత డిసిప్లిన్ గలవాడో బృందాన్ని కూడా అంత డిసిప్లిన్‌గానూ వుంచుకుంటూ వుంటాడు. తను ఎక్కడ, వారు ఎక్కడ అనే ఫీలింగ్స్ రానివ్వకుండా వారితోపాటే తనూ అదే బస్సులో రోజుల తరబడి ప్రయాణం చేయగలడు! ఈ సమానత్వాయీ సౌహార్దమే రామారావును సాటివారిలో అగ్రస్థాయికి పెంచింది. తను కారులో వెళ్ళి తక్కినవాళ్ళని బస్సుల్లో రమ్మనొచ్చు. ప్రస్తుతం ఆయన హోదా అటువంటిది. కాని అలాటి సంకుచిత స్వభావానికి చోటు లేదాయనలో. తను ఏ హోటల్లో దిగుతాడో అందరికీ అదే హోటల్ని సమకూరుస్తాడు. తను ఏమి తింటాడో అందరికీ మధ్య వుండి అదే తినిపిస్తాడు. తను తినడం మాని శ్రమ పడినా, కూడా వున్నవాళ్ళు హాయిగా సుఖంగా సాగాలని వాంఛిస్తాడు. ఇవి ఆయనతో ప్రదర్శనలకు వెళ్ళి వస్తున్న అనేకానేకుల అభిప్రాయాలు. "ఆయనకు సాటి మరొకరు రార"నిపిస్తూ వినిపిస్తున్న ఆశీర్వాదాలు. అన్నిటా రామారావు యిదే ఔచిత్యాన్నీ స్నేహ సౌహార్దాలనూ మరింత మరింతగా పెంపొందించుకుంటూ సాగితే మరింత ఆనందం అస్మదాదులకు.

• • •


సావిత్రి కొన్ని చిత్రాలకూ కొందరు పెద్ద నిర్మాతలకే పని చేస్తోంది. అంజలి అమ్మ, వదిన వంటి వేషాలకు సిద్ధపడి పోయింది. ఒక తరహా పాత్రలకు జమునా మరో తరహా పాత్రలకు రాజశ్రీ మహా బిజీ అయిపోయారు. వయస్సు కారణంగా కృష్ణకుమారిని నిర్మాతలు అంతగా ఎన్నుకోవడం లేదు. మరి "నూతన హీరోయిన్ ఎవరు" అని ఆలోచనలో సతమత మవుతున్న నిర్మాతలకు సుకన్య సమాధానంగా నిలబడు



ఇది 'లో' అయిపోయినతర్వాత ఘట్టం కావచ్చు రిలాక్సింగ్ మూడ్‌లో కనిపిస్తున్నారు! ఆదుర్తి 'కన్నెమనసులు' లో ప్రవర్ధమాన తార సుకన్య, రామ్మోహన్‌లు.



పిల్లలు కలిగిన తర్వాత ముంచుకొచ్చే పునర్యౌవనం బహు ప్రమాదకరమైనదీ, ఎదురులేనిదీ! పద్మిని సోయగాలతో విరుచుకు పడబోతోంది 'భక్త పోతన'తో ప్రేక్షకుల మీద!



లక్షమంది ప్రజాసందోహంతో త్రొక్కిసలాటకి లోనయిన కాంతారావు కోదాడ సన్మానానికి కేంద్రమంత్రి శ్రీ సంజీవయ్య అధ్యక్షత వహించారు. కంట్రోల్ చెయ్యలేని ప్రజా కోలాహలాన్ని ఒక్క నమస్కారంతో రెండు మాటలతో గంభీర శాంత సముద్రంగా మార్చివేశారాయన. "నా కెందుకీ పూలమాల. మీకు వెయ్యడానికే వచ్చాను" అంటూ తన మాలల్నికూడా కాంతారావు మెడలోనే వేసెయ్యడంతో హర్షధ్వానాలు మిన్నుముట్టాయి.

కొరకు తీర్చుకంటో చేసి చూడాలి. మాట తెలిసిన తరహా ప్రస్తుతం సుకన్య యితర చిత్రాల్లో నటించే నవరాగాన్ని పుంజుకున్నదనే వినిపిస్తోంది.

• • •


కాంతారావు యిటీవల కోదాడ ప్రజలు జరిపిన అఖండ సన్మానోత్సవంలో రామారావు పాత్ర ఎంతైనా వుంది. తన డిస్ట్రిబ్యూటర్ల ద్వారా ఆయన ఆ సన్మాన కార్యక్రమం వైభవంగా జరగడానికి ఎన్నో ఏర్పాట్లు చేసి "ఎంతో సహృదయుడు" అనిపించుకున్నారు. అందరూ మెచ్చుకున్నారు కాంతారావుతో దాదాపు ఆయన సగం చిత్రాల్లో నటించిన కృష్ణకుమారి ఆయన్ని కించపరచి "తనకు రావాలు లేదని" చెప్పడం అబద్ధం నిద్రాణం. "వీరువాటి చెప్పగలుగుట్టే స్వభావమిది" అని బాధ పడ్డారు పలువురు. కాంతారావు చిన్నవారైనా యీనాడు పెద్ద తార. ఇక అవిడ ధీమా అయితే అది క్షమార్హమైన విషయం కాదు.

• • •

ఎవార్డు పరిగ్రహించుటకు ఢిల్లీ వెళ్ళలేక అంతిస్తులు ఎవార్డు స్వీకరించడానికి కల్పనా భానుమతి వున్నారు ఎవార్డుకూడా (రి-క) స్వీకరించి చక్కావచ్చిందట! "మొత్తం మీద ఆంధ్ర ప్రభుత్వం ఎవార్డులకు శ్రీ రామారావూ కేంద్ర ఎవార్డులకు శ్రీ రామినీడూ గిన కణపాతమే చేశారు "ఇదే మంచి పద్ధతి" అనుకున్నారు పలువురు నిర్మాతలు. కేంద్ర, రాష్ట్ర ఫిల్మ్ ఫేర్ పోటీలు మూడింటిలో ఒకదానికే అగ్రగామిగా నిలబడ్డ జగపతి రాజేంద్రప్రసాద్ బలే అదృష్టవంతుడు. అంతిస్తు పెంచుతున్నాడు.

• • •

శ్రీ డి. ఎల్. నిర్మిస్తున్న 'ఏకవీర'లో నాగేశ్వరరావు రామారావూ యిద్దరూ నటించడం ఎవరికీ ఎప్పుడూ పత్రికలు ప్రకటిస్తున్నాయి ఏకవీర కథాయీ యిద్దరి పమ్మేళనం అనుకున్న ప్రబల ఆకాంక్షగా శ్రీ డి. ఎల్. ప్రకటిస్తున్నారు ఇందులో నటించడానికి అనకేమీ అభ్యంతరం లేదుగానే శ్రీ రామారావు అన్నాడట!




అనేకమంది నిర్మాతలు, దర్శకులు, నటీనటులు, సాంకేతిక పరిజ్ఞాతలూ పత్రికలవారూ వెంటరాగా విజయవాడలో దిగిన కాంతారావుకు పూర్వ అధినేత శ్రీ కామరాజు స్టేషన్‌లో ఘనస్వాగత మిచ్చిన దృశ్యం విజయా పిక్చర్స్ రాయల్ ఫిల్మ్స్‌వారు కూడా చిత్రంలో వున్నారు.

విప్పపప్పులు—

నీలి మెరుగులు

తోందిప్పుడు. తొలి చిత్రం తేనెమనసుల్లో ఆమె యితర ప్రేక్షకుల హృదయాల్ని దోచుకున్నమాట యదార్థం. ఆ చిత్రాన్ని కథనూ ఎంత విమర్శించినా కాగడాతో సహా పత్రికలన్నీ సుకన్య పెర్సనాలిటీని మెచ్చుకున్నాయి అప్పుడు. సుకన్యతో బాటు రామ్మోహన్ కూడా మంచి పేరే తెచ్చుకున్నాడు. వీరు ఆదుర్తి పర్మనెంట్ ఎగ్రిమెంటులో వున్నారన్న సుదిగారనకలో అప్పట్లో నిర్మాతలంతగా వుండలేదు వీరివైపు. ప్రస్తుతం సుకన్య బి ఎన్. రెడ్డిగారి చిత్రంలో నటిస్తోంది అనగా ఆదుర్తి కన్నెమనసులు విడుదల కాబోతోంది. రెండూ

రెండే హేమాహేమీల దర్శకుల చేతుల్లోంచి వస్తున్నాయి గనుక సుకన్యను 1967 ప్రముఖతారగా అనిపించుకుంది. ఆదుర్తి యీ తారలకు విడుదల యిచ్చి వుంటే ఎప్పుడైనా యిస్తే పరిశ్రమలోని పలువురు నిర్మాతలకు ఉపయోగపడగలరు. సరికొత్త తారలతో చిత్రాన్ని తీసిన సాహసికుడు ఆదుర్తి యీ విధంగా పరిశ్రమను మరింత ముందుకు నడిపించాలి. అనేక సంస్థల్లో సుకన్య పేరూ రామ్మోహన్ పేరూ వినిపిస్తోంది గనుక శ్రీ ఆదుర్తి వారికి ఆయా చిత్రాల్లో నటించి మరింత అభివృద్ధికి రాగల అవకాశాన్ని యివ్వడం మంచిది. ఇది ఆగిన తరుణం. అయితే ధ్యేయానికి గమ్యం. సుకన్య కాక భారతి కల్పన వగైరా కొందరు యితరులు కూడా పరిశ్రమకు వచ్చారు. ముఖ్యపాత్రలు ధరిస్తున్నారు. వీరు ఎంతవరకూ మనకున్న హీరోయిన్ల



కోదాడు సన్మాన కళారంగానికి శ్రీ పి నారాయణరెడ్డి వాక్చాతుర్యం మూలబలంగా నిలబడింది. కాంతారావు, మంత్రి సంజీవయ్య, నరసింహారావు.

ఎవార్డుల నిర్ణయంలో ఆంధ్ర ప్రభుత్వం పక్షపాతయుద్ధాన్ని ప్రోత్సహించేసింది. రాష్ట్రపతి ఎవార్డులలో పన్నెండుకు తెలుగు చిత్రాల్లో ప్రథమ బహుమతి వచ్చిందన్న వదంతి బయలుదేరింది ముందుగా. పలువురు రామినీడును కంగ్రాట్యులేట్ చేశారుకూడా. యీ వదంతి కేవలం వదంతిగా ఎవరూ భావించరు. మంచి నిర్ణయమే చేసింది అనిపించింది. కాని ఎక్కడేం జరిగిందో ఎలా జరిగిందో తెలియదుగాని వల్లాడు చివరికి ద్వితీయ స్థానంలో నిలబడింది. దీనికి మనుషులూ మమతలూ యోగ్యతా పత్రాలు మాత్రమే వచ్చాయి. రజితపతకాన్ని అందిస్తూనే కొట్టేసింది. ఇది చాలా అన్యాయంగానూ మోసంగానూ పలువురు సందేహించిన విషయం యదార్థం. యదార్థమేమిటో ఎవరికీ తెలియకపోగా మనస్సు కష్టపడి అసమ్మతి సూచకంగా శ్రీ రామినీడుగాని దాని నిర్మాతలుగాని

నాగేశ్వరరావు వైపునుంచి యింకా ఇదమిద్ధమైన అభిప్రాయం ఏదీ రాలేదని తెలుస్తోంది డి ఎల్. యిద్దరికీ అభిమాని ఇద్దరి అభిమానానికీ పాత్రుడు. ప్రతి అవసరంలోనూ యిద్దరికీ సమానంగా సహకరిస్తూ వస్తున్న నిష్పాక్షికవాది. ఇది యిద్దరూ యిటీవల అనేక సందర్భాల్లో గుర్తించారు కూడా. త్వరలోనే నాగేశ్వరరావు కూడా ఒక నిర్ణయానికి వస్తే 'ఏకవీర' ప్రారంభమౌతుంది.

• • •


కోదాడులో జరిగిన కాంతారావు సన్మానసభకు మద్రాసునుంచి దాదాపు వందమంది నటీనటులూ పత్రికలవారూ సాంకేతిక నిపుణులూ నిర్మాతలూ దరలీలూ స్పెషల్ బోగీలో తరలివెళ్ళారు. రైలు ప్రయాణం వచ్చేటప్పుడూ వెళ్ళేటప్పుడూ కడుపుబ్బ నవ్వులతో సరదాగా గడచిపోయింది. బాలకృష్ణ రాజాబాబు బలే కళ సృష్టించారు దారి పొడుగునా. పైమీద బట్టలు తీసిపారేసి

నిప్పురవ్వలు - నీలిమెరుగులు

ఆ బోగీలో వున్న అందరి దగ్గరకీ యాచకులు బయలుదేరారు "అమ్మా! ధర్మం చెయ్యండి అయ్యా! ధర్మం చెయ్యండి పేకాట కడుతాం" అంటూ మనిషి మనిషినీ నవ్వుల్లో ముంచెత్తి పీడించి డబ్బు లాగారు. యాచన అయిపోగానే "బస్తీమే సవాల్! మాతో పేకాడేవాళ్ళు ఎవరు?" అంటూ డబ్బు పరిచి గోల చేస్తూ కంపార్టుమెంటంతా కలకలలాడించారు యీ పేకాట గూటన 'శ' కడుతుంటే ఒక దర్శకుడు విసిరిన జోక్‌తో మరీ నవ్వులు మిన్ను ముట్టిపోయాయి. "మీరు అదృష్టవంతులురా! అందరూ పేకాడి-చేసుకొడి నచ్చిపోయి 'కీర్తి శేషుల నిధి''కి పాత్రులైతే మీరు బ్రతికుండే పేకాటనిధి లక్ష చేస్తున్నారు!" ఈ జోక్ ఎవరు జోక్ విసిరాడు బాల కృష! 'అయ్యా! మేం కాస్త తెలివైన సినిమావాళ్ళం. మేం పోయిన తర్వాత మా నిధి మా కెందుకు? — ధర్మం చెయ్యండి బాబూ" — రాజుబాబు అంటున్నాడు-'బాబూ యిది కేవలం కీర్తి శేషుల నిధి బ్రతికున్నవాళ్ళని చూడండి వాళ్ళ పేకాటకి దోహదం చేయండి!" గొల్లుమంది బోగీ అంతా!

• • •

అతికొద్ది కాలంలోనే ప్రత్యగాత్మను కృష్ణకుమారి మీద పర్వాధికారాలూ లభించినట్లు కనబడుతోంది. పదమూడేళ్ళుగా ఆమెను ప్రోత్సహిస్తూ, అవసరమైతే మందలిస్తూ అభివృద్ధికి తోడ్పడిన కాగడాకు గానీ, ఆమె అభివృద్ధిలో భాగస్వాములైన విఠలాచార్య రామారావు నాగేశ్వరరావు వగైరాలకు గానీ ఉత్తముడుగా ఉత్తమ దర్శకుడుగా పది కాలాలు నిలబడ ప్రయత్నించమనీ సలహా. తనను గురించీ ఆమెను గురించీ పరిశ్రమ ఏమనుకుంటున్నదీ యితర పత్రికలు ఏమి వ్రాస్తున్నదీ గ్రహిస్తే ఆయన తన్ను తాను పరిశీలించుకొని ఆ ఆడదాని పతనానికి కారకుడు కాకూడదు. రేడు ప్రత్యగాత్మ పిక్చరు తీస్తాను, ప్రకటనలు యిస్తాను అన్న ధీమాతో పన్నెండేళ్ళ క్రితం కాగడా ప్రారంభించబడలేదు. లేక కాగడా సహకారం పిక్చర్లు తియ్యడం లేదు. కాగడా నాగేశ్వరరావును ఎందరోసార్లు విమర్శించింది. ఎన్. వి. కె. ఆర్. సంస్థకూ ఆయనకూ అవినాభావ సంబంధం వుంది. అయినా ఆయనెప్పుడూ యిలాటి అల్ప నిర్ణయాల్ని తీసుకొని వ్యవహరించలేదు. ఆయన నిర్మాతలందరూ ఉత్తములూ స్పోర్టివ్ పెర్సనాలిటీస్ కలవారూ ఆమె ఇప్పుడు విధానాన్ని ఖండించే అర్హత లేనట్లుగా భావిస్తున్నాడాయన. ఇందిరా రమణా వ్యవహారంలో యీ మధ్య కాగడా కృష్ణకుమారిని మందలించింది. అది పెద్ద అపరాధంగా భావించి ప్రత్యగాత్మ - కృష్ణకుమారి పరిరక్షణ భారమంతా తానే వహించి ఎన్. వి. కె. ఆర్. వారికి కాగడాకు ప్రకటనలిచ్చి ప్రోత్సహించవద్దని హెచ్చరిక చేశాడట. తాను ఏ విధంగానూ విమర్శించని కాగడా మీద ప్రత్యగాత్మకు కక్ష కలగడం శోచనీయం. కాగడా దుర్వర్తనుజా మెట్లు లేకుండా చేసి ఏదో చేసెయ్యాలన్నంత వుద్రేకం ఆయనలో ఎందుకు కలిగిందో దురూహ్యం. ఆమె ప్రస్తుత శ్రేయోభిలాషి ఆత్మీయుడూ అండ్రోత్కర్షే అను కుంటే అనుకోవచ్చును. కేవలం ఆడదాని గోతిలో పడిపోయిన అనేక మందిలో తానూ ఒకడు కాకూడదనీ -



"అవసరమైతే విమర్శిస్తాం. అన్నీ బాగుంటే ప్రశంసిస్తాం. ఇదియిభకార్యాలి కాంతారావుకు మీరు జరుపుతున్నారు. ఆశీర్వదించడం మా కర్తవ్యం" అంటున్న కాగడా శర్మ. పత్రికలవాళ్ళకూడా విశ్వాసనీయంగా బోకెట్టించగలిగిన కాంతారావు ధన్యుడు. శ్రీమతి కాంతారావు. మంత్రులు సంజీవయ్య నరసింహారావు తదితరులు.



"మొనగాళ్ళకు మొనగాడు" (లాల్) కాంతారావును మరింత పెద్దవాడివి కమ్మంటూ గాఢాలింగనం చేసుకున్నాడు! ఇద్దరు మగవాళ్ళ గాఢాలింగనం సినిమా పరిశ్రమలో అరుదు!


కావడం మరో అదృష్టం. ఇనుక ప్రత్యగాత్మ ప్రస్తుతం ఆడదాని మీద గల అతి విశ్వాసంతో నే కావచ్చు, తనను అభిమానించి తన శ్రేయస్సును కోరే పత్రికలపై కత్తికట్టడం భావ్యం కాదు.

• • •

కాంతారావు సన్మాన సందర్భంగా వెళ్ళిన మద్రాసు పత్రికలవారిని విజయవాడలో ఎన్. వి. కె. ఆర్. పబ్లిసిటీ సంస్థ అధినేత శ్రీ రాజేంద్రప్రసాద్ ప్రత్యేకంగా ఆహ్వానించి చక్కని కూల్‌డ్రింక్ పార్టీ యిచ్చి సత్కరించారు. ఎన్. వి. కె. ఆర్. సంస్థ పార్టీలో కూర్చున్నంతసేపూ పత్రికలవారికి నాగేశ్వరరావే కనిపించారు మనస్సుల్లో ఆయనకూ పత్రికలకూ వున్న అవినాభావ బంధాన్ని యీ విధంగా నిరూపించారు శ్రీ రాజేంద్రప్రసాద్ అనిపించింది. పత్రికలకూ తమకూ గల ఆత్మీయతల్నీ పరస్పర గౌరవ వాత్సల్యాల్నీ ఎన్. వి. కె. ఆర్. వారు యుక్తిగా పది కాలాలు పెంచుకుంటూ సాగాలి.

• • •

డబ్బున్న నిర్మాతలు పెద్ద తారలతో కథల మీద శ్రద్ధ లేకుండా చిత్రాలు తీస్తే దెబ్బతింటుంటే యెవరో యానియన్ ఆర్టిస్టులతో చిత్రాలు తీసుకుంటున్న నిర్మాతలకు కూడా కథల మీద శ్రద్ధ కూర్చుని వాటిని తీర్చిదిద్దుకొనే తీరిక లేకపోతూండటం శోచనీయం. మహాలక్ష్మీ మూవీస్ వారి 'భీమాంజనేయ యుద్ధం' యీ కోవకు చెందిందే. శ్రీ దోనేపూడి క్రిష్ణమూర్తి. శ్రీ యస్. డి. లాల్ గార్ల నిర్మాత దర్శకులుగా యికముందయినా కథల మీద తగు శ్రద్ధాశక్తులు చూపించకపోతే ఫలితాలు యిలాగే వుంటాయి ఏ చిత్రమయినా విజయవంతం కావాలంటే కథ, దర్శకుడు సంగీతం, ప్రధానాంగాలు. ఆ తర్వాతనే తారాగణం విలువ. మొత్తం మీద ఆంధ్రమహావిష్ణువు. భీమాంజనేయ యుద్ధం - రెండు రకాల గుణపాఠాలు.



"దర్శకులు తగు పాత్రల్లో తగుపాత్ర పోషణతో ఉపయోగించుకున్ననాడు కాంతారావు మరో వంద 'కాంతినివాసాల్ని' సృష్టించగల ప్రజ్ఞానిధి. ఇకముందు ఆ కృషి మరింత అవసరం అంటున్న కాంతినివాసం దర్శకుడు శ్రీ సి. ఎస్ రావు.

శ్రీ రామారావు కొండంత గొప్పవాడు!

శ్రీ సనకా వెంకటరత్నం, ఎమ్. ఎస్. సి.

మంచి పత్రికే....కాని....

"కాగడా" పాఠకులలో కొందరికి నిజంగా చెప్పాలంటే సినిమా పత్రికలలో కాగడా ఒక్కటే నిజమైన (true spirit) సినిమా పత్రిక. మిగతా సినిమా పత్రికలన్నిటిలోను సినిమాని, అది యెంత చెత్త పరమ బోరు సినిమా అయినా, చాలా బాగుంది. పాటలు కర్ణానందకరంగా (కర్ణ కఠోరంగా వున్నా) వున్నాయి. నటులు సమర్థవంతంగా నటించారు, ఏవో కొన్ని లోపాలు వున్నా తప్పక చూడతగిన సినిమా అని ఒకేరకంగా పొగడటం చేస్తున్నాయి. ఆ పత్రికల్లో సినిమా సమీక్షలు బహుశా నిర్మాతలు వ్రాసి పంపించుతూ వుంటారని నా అనుమానం! 'కాగడా' పైపత్రికల వలె గాక మంచివాటిని మంచివిగాను, చెత్తవాటిని చెత్తగాను విమర్శించటం నాకు చాలా సంతోషంగా వుంది. కాని స్థానంలో పాన్ని అప్పుడప్పుడు (చాలా తక్కువ) పాడుచేసే విధంగా వ్రాయటం జరుగుతోంది.

హీరోల విభేదాలు


ఈ మధ్యన పలు సంచికలలో మన "హీరో"లకు కొంచెము హితబోధ చేస్తున్నారు. అది సంతోషించదగిన విషయమే అయినా ఫలితము లేనిది. అది ఎలా వుందంటే ఇండియాకు చైనాకు హితబోధ చేసిన కాలంలో సూచనల కిలే వున్నాయి. మన "హీరో"ల మధ్య సామరస్యం అకేది కుదరటం యిప్పట్లో జరగనిపని. అందుకు "కాలమే" సరియైనది. ఆ కాలం కలిసి వచ్చేవరకు మనం వేచి వుండక తప్పదు. అలా అని మానవ ప్రయత్నం మానరాదు. మీవంటి "ఉభయ కుశలోపరులు" ప్రయత్నించుతూ వుండవలసిందే. మనకు ఈ సమయంలో శ్రీమతి జమునకు, మన హీరోలకు తగాదా, దాని పరిష్కారం మార్గదర్శకంగా ఉపయోగపడగలదు.

పత్రికల పాత్ర

రోగం ఒకటయితే మందు వేరొకటి వేయటం వలన ఉపయోగం లేదు. మీరు ఆ పని చేస్తున్నారు. హీరోలకు తగాదా ఎందుకు వచ్చింది? అది తెలుసుకుంటే ఎలా యిద్దరికీ సామరస్యం కూర్చాలో తెలుస్తుంది. నాగేశ్వరరావు గారు హైదరాబాదు వచ్చేముందుగా అక్కడకు ఎందుకు వెళ్తున్నది చెప్పారు. తన పిల్లల చదువులగురించి, తన వ్యాపారం దగ్గర వుండి చూచుకోవటానికి! కాని ఆయన భక్తులు తెలుగు సినిమాలను, హైదరాబాదును, తెలుగు వాళ్ళను ఉద్ధరించటానికి వచ్చినట్లు ప్రచారం మొదలు పెట్టారు. ఈ ప్రచారానికి నాగేశ్వరరావుగారి ప్రోత్సాహం ఏమాత్రం లేదని చెప్పటానికి వీలు లేదు. ఆయనకున్న కీర్తికాంక్ష తెలిసిన వారెవరూ అలా అనరు. నాగేశ్వరరావుగారి "ఆంధ్ర దేశభక్తి" ప్రచారం చేయడంలో మీ గోత్రం వాళ్ళు (పత్రికల వాళ్ళు) కూడా పాత్ర వహించారు! అదే కొంప ముంచింది!

దుష్ప్రచారాలు!

ఆ ప్రచారం ఎంతవరకూ వెళ్ళిందంటే సినిమా ప్రేక్షకులు రామారావుగార్ని "మీకు ఆంధ్ర దేశాభిమానం లేదా? మీరు హైదరాబాదు ఎందుకు రారు?" అని అడిగేవరకు వచ్చింది. రామారావుగార్నే కాదు ఏ ఆంధ్రుడు అయినా ఆ విధంగా అడిగితే బాధపడక మానడు. ప్రభుత్వంవారు సన్మానం చేయకపోయినా, మున్సిపాలిటీలు సన్మాన పత్రాలు చదివించకపోయినా ఆయన బాధపడలేదు-అవి ఆయనకు అనవసరం కూడా. పైన చెప్పిన సన్మానాలు కావాలని వారి చేసేరని అందరికీ తెలుసు. కాని తన పయి సినిమా ప్రేక్షకులు ఆంధ్రాభిమానం లేదని అనుమానించే సరికి రామారావుగారు సహించలేకపోయారు. అసలు "నిజం" అంతా బయట పెట్టక తప్పలేదు. అది బయట పడిన సమయానికి నాగేశ్వరరావుగారు విదేశ పర్యటనకు వెళ్ళిన సమయంతో సరిపోవటంపాఠకులలో కొంత అలజడి కలిగింది. దానికి రామారావుగారి బాధ్యత యేమీ లేదు. రామారావుగారు "ఆ వ్యాసాలు" (ఆంధ్రపత్రికలో) వ్రాసి అప్పటికే ఒకటి లేక రెండు నెలలు అయివుండవచ్చు-కాని ఆంధ్రపత్రిక ప్రచురించే సరికి ఆలస్యం అయింది. ఆ తర్వాత జరిగిన సంఘటనలు వారిద్దరి మధ్య భేదాలు పెంచటానికి సహాయపడ్డాయి! ఆంధ్ర ప్రభుత్వం నియమించిన అడ్వయిజరీ కమిటీలో నాగేశ్వరరావు అనుచరులకు తప్ప యితరులకు చోటు లేకపోయింది. ఈ విధంగా జరగటానికి ప్రభుత్వం వారి పక్షపాతమో లేక నాగేశ్వరరావు గారి మహిమో తెలియదు. ఈ సందర్భమున మన గౌరవనీయులైన మంత్రి డా॥ చెన్నారెడ్డి గార్కి దర్శకులైన బి. ఎస్. రెడ్డిగారు మంచి డోసు యిచ్చారు. దానికి నేను చాలా సంతోషించాను. తారలను కాకా పట్టే మంత్రి వర్యులకు యిది "కుక్క కాటుకు చెప్పుదెబ్బ"లాంటిది.



పాటినటుడి (కాంతారావు) సన్మాన గౌరవం తనదిగా భావించి-అన్నివిధాల సహకార సహాయాల నందించడం ఒక్క రామారావుకు తప్ప ఇతరులకు సాధ్యం కానిపని. ఎంతైనా అభినందనీయుడే విషయంలో. "సంగీత లక్ష్మి"లో వినూత్న పాత్ర పోషణ చెరపారట!

ఇన్‌స్పెక్టర్ జనరల్ లోపం

యింకా పోతే రామారావు గారి మీద ఒక ఆరోపణ చేశారు.

"నాగేశ్వరరావు ఎలాగూ జగడాలమారి అనుకొందాం, మరి రామారావు వంటి సహృదయుడు చేసిన ఘనకార్యము ఏమిటి" అని ప్రశ్నించారు ఒక సంచికలో. మాజీ పోలీసుల సంరక్షణ నిధికి యిచ్చిన ప్రోగ్రామ్స్‌కి నాగేశ్వరరావుని అతని అనుచరులను రామారావుగారు ఎందుకు జేర్చుకోలేదు?" అని అడిగారు. రామారావు గారు, ప్రతిసారి నాగేశ్వరరావుని జేర్చుకోవటానికి యిదేమయినా ఆయన సొంత పనా? లేక తను డబ్బు మూట కట్టుకోటానికి చేసిన పనా? నాగేశ్వరరావుని ఆహ్వానించక పోవటం ఇన్‌స్పెక్టర్ జనరల్ నంబియార్ గారి లోపం. నా అనుమానం ఇన్‌స్పెక్టర్ జనరల్ ముందు నాగేశ్వరరావు గారిని అడిగి వుంటాడు. నాగేశ్వరరావుకు ఇటువంటివి (తనకు లాభించనివి) చేయటం అలవాటు లేదు. అందువలన ఆయన నిరాకరించి వుంటాడు-అప్పుడు ఎన్.టి.ఆర్.ని కలుసుకొని వుంటాడు. ఎన్. టి. ఆర్. ఆ పనికి ఒప్పుకున్నాడు తనకెన్ని పనులున్నా మానుకొని ప్రదర్శనలు యిచ్చి తన మాట నిలబెట్టుకున్నాడు. అందువలన ఈ తగాదాకు కారణం నాగేశ్వరరావు, ఆయన అనుచరులు, కొంచెముగా పత్రికలు, గవర్నమెంటు కారణం! ఈ స్పర్థలు పోవాలంటే ఏదైనా చేయవలసినది వారు కాని రామారావు గారు కాదు ఈ విషయంలో ఎన్. టి. ఆర్. మీద నాకు ప్రత్యేక అభిమానం లేదు. నాగేశ్వరరావు మీద కోపం లేదు. నాగేశ్వరరావు మనస్సు, ఆయన చేష్టలు ఎటువంటివో అందరికీ తెలిసిందే.

పొత్తు కుదురుతుందా?

"నాగేశ్వరరావు, తనకు ప్రజలలో పలుకుబడి తగ్గిపోయిందని అనుమానం వస్తే చాలు వెంటనే వారి అభిమానాన్ని ఏ విధంగా నయినా పొందటానికి ఏదో ఒకటి చేస్తూవుంటాడు" అట్టి పనులలో ఒకటి హైదరాబాదు రావటం. ఈ కల్లోలం సృష్టించటం. ఒక్క వాక్యంలో చెప్పాలంటే ఎ. ఎన్. ఆర్. ఒక పైసా దానం చేసి (చేయక పోయినా చేసినంత హంగామా చేస్తాడు) 100 పైసల కీర్తి పొగడ్తలు సన్మాన పత్రాలు, పొందాలనుకుంటాడు. కాని ఎన్. టి. ఆర్. 100 పైసలు దానం చేసి ఒక పైసాకు వచ్చే కీర్తి ప్రతిష్టలు కూడా తనకు "అక్కర్లేద"ంటాడు యిదీ మన 'హీరో'ల నైజం. అటువంటి వారికి పొత్తు కుదరటం అనుమానమే! ప్రేక్షకులకు అభిమాన నటీనటులు వుండటం సహజం. అందువలన వచ్చిన ప్రమాదము ఏమీ లేదు.

కృష్ణకుమారి

నిజం చెప్పాలంటే కృష్ణకుమారి నా దృష్టిలో సామాన్య (యావరేజ్) నటి పత్రికలు పొగడే లక్షణాలేమీ నాకు ఆమెలో కన్పించవు. గ్లామర్ సామాన్యం. యాక్షన్ బిలో యావరేజ్. స్ట్రక్చర్ మాత్రం ఫరవాలేదు. మన తెలుగు సినిమాకు 'స్ట్రక్చర్' ఒక్కటే వుంటే చాలదు. ఆమెకు నిజంగా గ్లామరూ, ప్రతిభా వుంటే 1961 వరకు ఆఖరున (సెకండ్ రేట్ ఆర్టిస్టుగా) వుండవలసి వచ్చేదిగాదు. మన తెలుగు ప్రేక్షకులు ముందు ఆక్షన్ తర్వాత గ్లామర్‌కు స్థానం యిస్తారు. స్ట్రక్చర్ (అంటే అవయవాల పొందిక)కు మూడవ స్థానం యిస్తారు. అలాగకపోతే సావిత్రి "చరణదాసి"తో సినిమా జీవితం మానుకోవలసి వచ్చేది. ఆ సావిత్రి ఫేస్‌లో వున్న గ్లామర్ చూచి, ఆమె ఫేస్ చూచి, తెలుగు ప్రేక్షకులు ఆమె శరీరాన్ని, (చిన్న ఏనుగంత ప్రమాణం) సహిస్తున్నారు. కృష్ణకుమారి మన ఇండియన్ తెరకి పనికివచ్చే నటి కాదు, హాలీవుడ్‌కి రికమెండ్ చేయవచ్చు

(తరువాయి 8వ పేజీలో)

శ్రీనాగేశ్వర్రావే కొండంత గొప్పవాడు!


శ్రీ అక్కినేని నాగేశ్వరరావు గారిక్కి —దావు 1958లో కాబోలు రాజమహేంద్రవరంలో తెలుగు ప్రేక్షకుల హర్షధ్వానాలమధ్య మహాకవి, కవిసార్వభౌములు శ్రీశ్రీ పాద కృష్ణమూర్తి శాస్త్రి గారు "నటసామ్రాట్" బిరుదు ప్రదానం చేశారు. ఆంధ్రదేశంలో అనేక సత్కారోత్సవాలు అధికారయుతమైన స్థానిక సంస్థల సన్మానాలు, అనేక సంస్థల సన్మానాలు శ్రీ అక్కినేని పొందారు బహుశా గత సం॥లో నే 7 జో. వినూయ రష్యా సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ అక్కినేనికి "కళా ప్రపూర్ణ" బిరుదునిచ్చి ప్రభుత్వ స్థాయిలో సత్కరించారు 1961లో అక్కినేనిని తమిళ చలనచిత్ర అభిమానులు నటనాధురీణ బిరుదుతో ఫిలిం ఫాన్స్ అసోసియేషన్ వారు ఎన్నుకున్నారు. యిదేగాక శ్రీ నాగేశ్వరరావుకు యింకా "నటరసాలవాల చక్రవర్తి" "నటసామ్రాట్ సార్వభౌమ" లాంటి బిరుదులూ "ట్రాజెడీ కింగ్ ఆఫ్ ఇండియా" లాంటి బిరుదులు, శ్రీ కెన్నెడీ లాంటి వారి "ప్రపంచంలోని ముగ్గురు మహానటులలో శ్రీ అక్కినేని ఒకరు" అనే ప్రశంసలు చాలా వున్నాయి యివన్నీ వున్న ప్రేక్షకులు కొందరు ఏమీ ఎరుగని ప్రవర్తనం

శ్రీ బి. ఎస్. రామారావు

తూం. జ్యోతిష్కులు సరే సరి! అంతకన్నా శ్రీ అక్కినేనే అన్ని సమస్యలూ సృష్టిస్తారు! ముళ్ళపూడి అన్నట్లు ఆయన తెలుగు వారి "నిత్యసంగ్రామశీలు" డో లేక "కొరకరాని కొయ్యో" అనిపించక మానదు. 1941 లోనే తెలుగు చలనచిత్రరంగానికి పరిచయమై 1944 నుండి నిలదొక్కుకుని, దర్శకుడు నిర్మాత, నటీనటులు తన ప్రకారం తీర్చిదిద్దుకొనేటంత మార్పు చెందిన శ్రీ అక్కినేని అమాయకుడని ఎవరంటారు? పరిశ్రమలోని ప్రతిష్టకి గొప్పతనాన్ని సరిగ్గా తూచి చెప్పగల శ్రీ అక్కినేని ఒకరు చెప్పడాన్ని కళ్ళు మూసుకొని పూర్తిగా అమాయకుడు కాగలడా? తెలుగు పరిశ్రమలోని దాదాపు నూట పదిమంది తనపై మోపిన అభియోగాలను యింకెవరైనా ఎదురునిలచి మరింత చిరునవ్వుతో బహిరంగ ఉపన్యాసాలివ్వగలరా? లేదు ఏనాడో ఏదో ఒక కొట్టో పరిశ్రమో పెట్టుకొని కృష్ణా! రామా! అంటూ కాలం వెళ్ళబుచ్చే వాళ్ళు! అందుకే అక్కినేనికి అన్ని బిరుదులకంటే "నిత్య సంగ్రామశీలు" డనే బిరుదు చాలా చక్కగా గొప్పగా కుదిరింది.

హైదరాబాద్ అభివృద్ధి

తేటతెల్లమైన విమర్శలు చేస్తూ, చేయించుకుంటూ "హైదరాబాదులో 1966లో ఒక కోటి రూపాయల వ్యాపారాన్ని జరిపిస్తా" నని చెప్తారా అక్కినేని!



పాఠకుల కోరిక ప్రకారం ప్రత్యేకంగా మార్చి రెండు లేఖలు ప్రచురించాం! ఇద్దరికీ అందరి అభిమానం వుండవలసిందేనాయె పరమానందయ్య శిష్యులులా నీ కాలు నరుకుతానంటే నీ కాలు నరుకుతానని ఒకరి అభిమానిని మరొకరు నరికే పరిస్థితులు వచ్చాయి ప్రజల్లో! హీరోలు కలిసి కట్టుగా మేలుకొని కలతలు మాన్పించకపోతే అద్యాంతం భావిలో యుద్ధమూ దెబ్బతీస్తారు ఎం జి ఆర్. మన స్వయమూ ఆయన దెబ్బతిన్న ప్రమాదం మీద. డి ఎం. కే పార్టీ వీరికి లేనన్ని సుదిదిరం గనుక ఆయనతో పోలికలు పెట్టుకోవడం మంచిది కాదు— ఎడిటర్.

అది నిజమే అయ్యేట్లుంది. హైదరాబాదు చిత్రాలు 1966లో మామూలని కొంటి చొప్పున వచ్చేలా వున్నాయి. ప్రస్తుతం జమీందార్ ఆత్మగౌరవం, నవరాత్రి చిత్రాలొచ్చాయి చిలకా గోరింకా సిద్ధంగావుంది. రహస్యం పాతిక లక్షల వ్యయంతో తయారవుతూ వుంది. ఆస్తిపరులు పూర్తయింది. పద్మశ్రీ శ్రీధర్ చిత్రాలు, పి ఏ పి, ప్రత్యగాత్మ చిత్రాలు యీ సం॥ మే రాగలవు అంటే కనీసం పది చిత్రాలొచ్చినట్లు అవుతుంది. సగటున ప్రతిచిత్రానికి 10 లక్షలనుకుంటే ఒక కోటి రూ॥ అయినట్లే దా! అంతేగాక శ్రీ డి ఎల్. గారు శ్రీ జాన్ గారు (ఖడ్గతిక్కన) తమ కలర్ చిత్రాలు హైద్రాబాదులోనే తీయగలరు. యింత పకడ్బందీగా జరుగుతున్న హైద్రాబాదు చిత్ర పరిశ్రమాభివృద్ధి యింతకన్నా ఎవరు చేయగలరు? అందుకే శ్రీ అక్కినేని సభలలో కన్పడుతున్నంత అమాయకుడు కాదు!

తారాగణంతో

ఈ పరిశ్రమలో అందరి మనస్తత్వాలూ శ్రీ అక్కినేనికి తెలుసు. అందుకే ఎవర్ని అంటే బాగుంటుందో, ఎవరిచేత అనిపించుకుంటే బాగుంటుందో, వాళ్ళ జోలికే పోతారు! తక్కిన వారిగురించి పట్టించుకోరు! శ్రీ అక్కినేనితో తొలినుంచీ శ్రీమతులు లలిత, అంజలీదేవి, శ్రీమతి భానుమతి, శ్రీమతి సావిత్రి, శ్రీమతి జమున, కృష్ణకుమారి, రాజశ్రీ, కాంచన, జయలలిత లాంటి వారెందరో నటించారు. వీళ్ళంతా అక్కినేని చిత్రాలలో కాస్త గొప్పగా పేరు ప్రఖ్యాతులు తెచ్చుకున్న వాళ్ళే! శ్రీ నాగేశ్వరరావుగారితో నటించనంత కాలం కృష్ణకుమారి శ్రీ అక్కినేనిపై అంత సదభిప్రాయం వుండేదిగాదు. చెప్పవలసి వస్తే ఏటిగాని శ్రీ అక్కినేనితో నటిస్తేగాని పుత్తడిబొమ్మగా ప్రేక్షకులలో గుర్తింపు పొందలేదు. యిప్పటికీ దేవిక గారి సంగతి చూస్తే ఆ విషయం నిజమనిపిస్తుంది. ఈ లాంటి వాటివల్ల శ్రీ అక్కినేని పేరు స్థిరపడిపోయింది.

ఏమైనా చేయగలడు!

చిత్ర విజయాలను గూర్చి శ్రీ అక్కినేని ఆశించిన విధంగా నిర్మాతలు గూడా ఆలోచించలేరు. అందువల్ల ఆయన సూచనల మేరకు మార్పులు జరిగిన చిత్రాలన్నీ విజయవంతమయ్యాయి. కొన్నింటిని తన ప్రతిభతో విజయవంతం చేయగలిగారు. కొన్నింటిని యూనిటీతో సాధించారు. శ్రీ అక్కినేని అభిప్రాయాలను అంతగా పట్టించుకోని నిర్మాతల చిత్రాలు విజయవంతం కాలేకపోయాయి. ఏ సమయాన ప్రేక్షకులకు ఏది అందివ్వాలో నిర్మాతలకంటే దర్శకులకంటే శ్రీ అక్కినేనికే బాగా తెలుసు అందుకే ఆయన చిత్రాలు నూటికి తొంభై అయిదు విజయవంతమయ్యాయి. శ్రీ అక్కినేని బాక్సాఫీస్ హిట్ చిత్రాలతో పాటు క్వాలిటీ చిత్రాలను గూడా ప్రేక్షకుల ఆదరాభిమానాలు పొందే చిత్రాలుగా చేయగలరు. యీ విధంగా, క్లాస్, మాస్ ప్రేక్షకులకు కూడా అభిమాన పాత్రులయ్యారు! ఏ చిత్రంలో పాత్ర తన్ను క్లాసు వారికి సన్నిహితులను చేయగలదో, ఏ పాత్ర మాస్‌ను రంజించగలదో శ్రీ అక్కినేనికి తెలుసు. అందు

(తరువాయి 8వ పేజీ)

ఇలియట్ బీచ్‌లో హత్య
గుమ్మడిపై నిఘా

మద్రాసు యిలియాట్స్ బీచ్‌లో జరిగిన ఒకానొక ఘోరమైన హత్య సమయంలో షికారుకు వెళ్ళిన గుమ్మడి హంతకుల్ని కళ్ళారా చూడడంతో కొంప మునిగింది. చూసిన ఉదంతాన్నీ తమను గుర్తించిన విషయాన్నీ బయటపెట్టేటంటే సకుటుంబంగా నిన్ను నిర్మూలించేస్తామని బెదిరించారు హంతకులు. ఆ బెదిరింపులలో దౌర్జన్యానికి కూడా పాల్పడ్డారు. గుమ్మడి హంతకుల వివరాలు ఎంతవరకూ బయట పెట్టి పోలీసువారికి చెప్పాడో లేదో మనకు తెలియదు గాని చెప్పేసి ఉంటాడన్న ఆధారాలు కనిపించగానే హంతకులు పగబట్టారు. ఓ రోజున దౌర్జన్యంగా గుమ్మడి యింట్లో జొరబడ్డారు నలుగురు దుర్మార్గులూ అదృష్టవశాత్తు గుమ్మడి హైదరాబాద్ వెళ్ళాడు అప్పటికే

భర్త ఉనికీ-ఎప్పుడు వచ్చేదీ చెప్పకపోతే సకుటుంబంగా తక్షణం ఖతం చేసేస్తామని ఆయన భార్య మీదా కొడుకూ, కూతుళ్ళ మీదా దౌర్జన్యం చేశారు. గుమ్మడి వూరునుంచి వచ్చేంత వరకూ మా కగ తీసేంత వరకూ యీ యిల్లు వదలను, మీరు బయటకు పోవడానికి గాని మరొకరితో మాట్లాడడానికి గాని వీలులేదు అని శాసించారు ఆ కుటుంబాన్ని. గుమ్మడి పరిస్థితీ ఆ కుటుంబపు పరిస్థితీ యిప్పుడు చాలా విపత్తులో వుంది

మద్రాసు వంటి మహా నగరంలో కూడా యింతటి దారుణాలూ - బాహాటంగా ఆత్యాచారాలూ-పట్ట పగటి అమానుషాలూ ఎలా సంభవమా అన్న ప్రశ్న సహజమైంది ఎలా సంభవమో ఏమి జరుగుతుందో శ్రీ ఎస్. డి. లాల్ దర్శకత్వంలో తయారౌతున్న పి. ఎస్ ఆర్. వారి "హంతకులొస్తున్నారు జాగ్రత్త!" చూస్తే తెలుస్తుంది. "మొనగాళ్ళకు మొనగాడు" గా ఎస్టాబ్లిష్ అయిన లాల్ మరోసారి మరింత మొనగాడు అనిపించుకో బోతున్నాడు యీ చిత్రంతో. బహుముఖ సాంకేతిక ప్రజ్ఞా భావప్రశ్నా పూర్ణుడుగా అంగావున్న కొద్దిమంది తెలుగు దర్శకులలో లాల్ ఒకడు. క్రైమ్ దర్శకుడుగా యీ చిత్రం అతని కిరీటానికి మరో రత్నం కాగలదనే అనిపిస్తుంది. గుమ్మడీ, ఆయన భార్యగా అంజలి, కొడుకూ, కూతుళ్ళుగా చలం, గీతాంజలి, గీతాంజలికి ప్రియుడుగా (ఇన్‌స్పెక్టర్) రామకృష్ణ, హంతకులుగా ఉదయకుమార్, త్యాగరాజన్, ప్రభాకరరెడ్డి, మాలి వగైరా నటిస్తున్నారు. గత నెల 25న ప్రారంభింపబడిన ఈ చిత్రం వచ్చే నెలలో పూర్తి అయిపోతుంది. నిర్మాత శ్రీ పి. సుబ్బారావు అపరాజిత వారు దీన్ని ఆంధ్రదేశమంతటా వచ్చే నెలలోనే విడుదల చేస్తారు. మొనగాళ్ళకు మొనగాడుతో అనన్య ఖ్యాతిలోకి వచ్చిన శ్రీ ఎస్. ఎస్. లాల్ (ఎస్ డి. లాల్ సోదరుడు) ఛాయాగ్రాహకుడుగా కెమెరా పాత్రలతో పరుగు పెడుతోంది.

విడుదలైన చిత్రాలు

'చిలక గోరింక' - 'ఆంధ్ర మహావిష్ణు'

'చిలకా గోరింకా'లో చెప్పుకో దగినంత సరుకేమీ లేదు. కథా బలం ఓ మోస్తరు. రంగారావుగారు చిత్రాన్ని నిలబెట్టి పోషించుకు వచ్చారు. "మొనగాళ్ళకు మొనగాడు"లో నటించిన ప్రముఖ హీరోయిన్ కొరత తీర్చాడు యీ చిత్రానికి కూడా. అయితే యిది అంత బాగా నడుస్తుందో లేదో చెప్పలేము. అంజలీదేవి తన పాత్రను తన శ్రద్ధతో పోషించుకుంది. శ్రీ రంగారావుకు సరిపడిన ఎన్నిక. హాస్య తారాగణమంతా ఎవరి లోటూ లేకుండా చేశారు వున్న పాత్రల పరిధిలో. కృష్ణకుమారి పాత్ర కథకు అత్యంతరకరంగా అతిగా వుంది. ఎంత చేసినా ఆవిడ నటన మామూలు ధోరణిలోనే వుంది. సెక్సీగా కనుపించడానికి ఆవిడ పడ్డ శ్రమ చూస్తే జాలివేస్తుంది యిందులో. ఎవరైనా కొత్త తారను యీ పాత్రకు తీసి వుంటే కృష్ణంరాజు(కొత్తహీరో) యింత కంటే పేరు తెచ్చుకొని వుండేవాడు. మొత్తం మీద రంగారావు కోసమూ, ప్రత్యగాత్మ తెచ్చుకున్న పేరునుబట్టీ (దర్శకుడుగా) ఒకసారి చూడవచ్చు

• • •

శ్రీ శంభూ ఫిలింస్‌వారి శ్రీకాకుళ ఆంధ్రమహావిష్ణువు నిర్మాతల వ్యయప్రయాసలకు తగిన ఫలితాన్ని రాబటలేకపోయింది. నిర్మాతల ధనసంపద వుత్సాహసంపద, దీక్షాదక్షతలకు తగినవిధంగా కథను నడిపించలేకపోయారు శ్రీ పింగళి శ్రీ కె. వి. రెడ్డి లేనిచోట పింగళి స్వాప్నితద్ధమైన ప్రజ్ఞాప్రాభవాలను ప్రదర్శించలేరన్న విషయం ప్రమీలార్జునీయం తరువాత యీ చిత్రంతో మరొకసారి తేలింది. శ్రీ దగ్గుపాటి లక్ష్మీనారాయణ చౌదరివంటి ధనసంపన్నులైన వుత్తమ నిర్మాతను పదికాలాలు పరిశ్రమలో నిలుపగల కథను యివ్వలేక వ్యవహరించడం విచారకరం. జమున పాటలు, రామారావు రాకపోకలు తప్ప యేరనవత్ ఘట్టాలూ లేని యీ కథలో శ్రీ రంగారావు వున్నంతలో కూడా తన ప్రతిభను చూపించడం నిర్మాతకు కొంచెమైనా ప్రోత్సాహమిచ్చిన విషయం. అన్ని హంగులూగల యీ నిర్మాతలు యికముందు కథల నిర్ణయంలో తగు శ్రద్ధ చూపిస్తే పదికాలాలు నిలబడతారు.

ఎస్. ఎస్. మూర్తి,
నర్సాపురం

పత్రికలకు విందు

కోదాడ నుంచి వచ్చిన తర్వాత శ్రీ కాంతారావు మద్రాసులోని అన్ని భాషల పత్రికల వార్ని ఆహ్వానించి తన కృతజ్ఞతా సూచకంగా చక్కని విందు యిచ్చారు. శ్రీ బి. వి. సుబ్బారావు యీ విందును జయప్రదంగా నిర్వహించారు.

జమునపై దుష్ప్రచారం

జమున గర్భవతి అని ఎవరో ఒక ప్రచారం లేవదీశారు యీ మధ్య పరిశ్రమలో. విచారించగా అదంతా అబద్ధమని తెలుస్తోంది. ఆమెతో కాంపిటీషన్ గల తారలే యీ ప్రచారాన్ని లేవదీసినట్లుగా కూడా తెలుస్తోంది. పలు చిత్రాలలో విధి విరామం లేకుండా పని చేస్తోంది జమున.

రాజశ్రీ 'బిజీ'

ప్రవర్ధమాన తార రాజశ్రీ మహా బిజీ అయికూర్చుంది దిప్పుడు. కేదారేశ్వరి పిక్చర్స్ తొలి చిత్రంలోనూ, అనంతలక్ష్మీ పిక్చర్స్‌వారి 'కాంభోజరాజుకథ' లోనూ, శ్రీరామా పిక్చర్స్‌వారి 'సుందరాకాండ'లోనూ, గౌరీ ప్రొడక్షన్స్‌వారి రెండు చిత్రాలలోనూ - డి. వి. యస్. ప్రొడక్షన్స్‌వారి తాజా చిత్రంలోనూ, మరి మూడు నాలుగు తమిళ హిందీ చిత్రాలలోనూ, రాత్రింబవళ్ళు పనిచేస్తోంది.

గోకుల్ పిక్చర్స్

గోకుల్ ఆర్టు థియేటర్స్ వారు త్వరలో ఒక సాంఘికాన్నిగాని, జానపదాన్నిగాని, మొదలు పెడుతున్నారు. ఇంతవరకు అనుకున్న సబ్జక్టూ ఆ తారాగణంలోనూ మార్పురావచ్చని తెలుస్తోంది. ఈసారి రామారావు జమున వగైరా ప్రముఖ తారాగణంతో తీయాలన్న సంకల్పం నిర్మాతలో దృఢంగా యేర్పడిందట.

ఆమె యెవరు!

హరిహరన్ మూవీస్‌వారు తెలుగులో జగ్గయ్య జయలలితల కాంబినేషన్‌తో నిర్మించిన తెలుగు క్రైమ్ చిత్రం శ్రీ బి. యస్. నారాయణ దర్శకత్వంలో తయారై ప్రేక్షకుల ముందుకు బయలుదేరుతోంది. దీని తమిళ వెర్షన్ దక్షిణాదిన విడుదలై సాగిస్తున్న విజయ యాత్ర చూస్తుంటే తెలుగులో కూడా యిది తగిన విజయాన్ని సాధించుకుంటుందనటం నిర్వివాదం. కుమారి జయలలిత అపూర్వనటనా ప్రతిభను తెలుగు ప్రేక్షకులు యెక్కువగా చవిచూస్తారీ చిత్రంలో. యీ చిత్రంలో శ్రీ బొల్లిముంత శివరామకృష్ణ ఉత్తమ స్క్రిప్ట్ రచయితగా బలపడవచ్చు.

ఆస్తిపరులు

బాక్సాఫీసు ప్రొడ్యూసర్స్ జగపతి వారు మధుసూదనరావు దర్శకత్వంలో నాగేశ్వరరావు జయలలిత కాంబినేషనుతో తీస్తున్న సాంఘికం త్వరలో నే విడుదలకు సిద్ధమవుతోంది.

రామారావు గొప్పవాడు!

(6వ పేజీ తరువాయి)

అక్కడ అర్ధనగ్నంగా (ఒక్కొక్కప్పుడు పూర్తినగ్నంగా) వుండే సీన్సులో యాక్టుచేస్తే ఆమె వున్న పెర్సనాలిటీ వలన కొంత ఉపయోగం వుంటుంది.

"ఆకాశరామన్న" చిత్రాన్ని విమర్శించుతూ భాగనారాయణగారికి ఒక సవాలు చేశారు (కాగడాలో) నా ఉద్దేశ్యములో కూడ "ఆకాశరామన్న" "చెత్త" దాని కన్నా ప్రతిజ్ఞాపాలనే బాగుంది కాని ఆ సవాలు మాత్రం చాలా అన్యాయం. రాజశ్రీ పొట్టిది కావచ్చు. కాని ఆమె ఫేస్‌లో మీ కృష్ణకుమారికన్న గ్లామర్ వుంది అక్షన్ యిద్దరూ సమానమే. రాజశ్రీ పొట్టితనంను హేళన చేసినప్పుడు, కృష్ణకుమారి అధిక ఎత్తును "గడబొంగు గంగిరెద్దుగా" వున్నదని మేమూ హేళన చేయగచ్చు! నిజం చెప్పాలంటే కృష్ణకుమారి ప్రక్కన హీరోగా వేషాలు వేసేటప్పటి రోజులలో కొంత ఎన్.టి.ఆర్. తప్ప యితరులు పనికిరారు. మిగతా వాళ్ళంతా కృష్ణకుమారితో ఆక్టు చేస్తుంటే "అమ్మమ్మ-మనుమలు" ప్రణయం గుర్తుకొస్తుంది! ఒకప్పుడు కాగడా ఆమె మీద కోపంగా వుండి అన్నా నిజంగా ఆమె "శిల్పవనే" బాగా తోమితే అసలురంగు బయటపడేదే రకం!

కృష్ణకుమారి పదునుకి అనుకూలంగా వుండి గౌరవంగా చూస్తుంటే "ఆమె మంచిది గర్వంలేదు. అందరితోనూ బాగావుంటుంది" అని వ్రాయండి. అంతేగాని ఆమె "గొప్పనటి" అని వ్రాయవద్దు. అవిధంగా వ్రాసి "కాగడా" కున్న గౌరవము పోగొట్టుకోవద్దు. ఏ నటి, ఏ నటుడు, ఎంత బాగా నటించగలరో మాకూ తెలుసు.

నాగేశ్వరరావే గొప్పవాడు!

(7వ పేజీ తరువాయి)

కళ్లనే ఆయన పాత్ర నిర్వహణ వుభయకళలోపరిగా యుంటుంది సాంకేతిక పరిజ్ఞానం సంపూర్ణంగా తెలిసిన కళాకారులలో శ్రీ అక్కినేని ప్రథములు. ఏ కోణంలో ఏ విధంగా వుండాలో, ఏ కోణంలో వుంటే ప్రతిభావంతంగా అందంగా వుండగలరో శ్రీ అక్కినేనికే తెలుసు. కెమెరా, లైటింగ్ ఎఫెక్ట్స్ ఎంత గొప్పగా తన పాత్రకు అవుసరమో అంత గొప్పనూ వుపయోగించుకోగల నటుడు శ్రీ అక్కినేని. అందుకే ఆయన చిత్రాలలో పరిపూర్ణ స్వచ్ఛత, వేషాలంకరణం ప్రస్ఫుటంగా గొప్పగా వుంటుంది. చుట్టూ తారలమధ్య ఎలా మెలగాలో ఆయనకు తెలుసు, తన పాత్ర పటిష్టంగా వుండాలంటే ఎదుటి పాత్ర కూడా సజీవంగా వుండాలని తెలుసు, అందుకే సెట్‌లో తోటినటులను మూడ్‌లోకి దింపి తన పని చూసుకుంటూ తక్కిన వాళ్ళ పని కూడా చక్కగా చేయించగలడు శ్రీ అక్కినేని ఇన్ని సృజనాత్మక విలువలు కలిగిన శ్రీ అక్కినేనిని అమాయకుడనుకున్న వాళ్ళు అమాయకులా? మనమవుతాము? శ్రీ అక్కినేని తెలుగు, తమిళ, ఆంగ్ల భాషలు ధారాళంగా మాట్లాడగలడు. చదువగలడు. అంతకన్నా అందరి కదలికల్లోని, మాటల్లోని భావాలను, హృదయంలోని భావాలను, శ్రీ అక్కినేని చదువగలడు! లోలోన ప్రవహించినా నొసలుతో వెక్కిరించే మహాను భావుల సంగతులు, ప్రత్యక్షంగా విమర్శిస్తూ పరోక్షంగా ఆయన గొప్పతనాన్ని గుర్తించే గొప్పవాళ్ళనూ, అటూ యిటూ వాళ్ళ గురించి గూడ శ్రీ అక్కినేనికి తెలుసు! తన స్థానానికి ఏ అపాయం రానివిధంగా సంచరించే ప్రజ్ఞాశీలి శ్రీ అక్కినేని. తన్ను విమర్శించే వాళ్ళను చిరునవ్వుతో గంభీరంతో, గురువు మాటలతో, హెచ్చరికలతో భయాలతో శ్రీ అక్కినేని కంట్రోల్ చేసిన సదర్భాలెన్నో వున్నాయి! "నా పేరే (అక్కినేని) నాగేశ్వరరావు" అని చెప్పిన సంగతేలెన్నో! మీ మేధాలు లెక్కించనూ తరము, ఎడారిని నందనవనంగా చేయనూగలడు.

నిజరూపం!

లేకపోతే "ఏవో నాలుగు చిత్రాలలో నటించి పరిశ్రమలు చూసుకోవచ్చు" అని అనుకున్న శ్రీ అక్కినేని ఆంధ్ర రాజధానిలో చలనచిత్ర సంస్థాపకుడుగా గణుతికెక్కగలడా! కను 'శ్రీ అక్కినేని అమాయకుడా! "అవును"ను "కాదు"గాను, "కాదు"ను "అవును"గాను "అసాధ్యాన్ని" "సుసాధ్యంగాను"; "సుసాధ్యాన్ని" అసాధ్యంగాను నిరూపించగలిగిన శ్రీ అక్కినేని ఎలా అమాయకుడు! ఏమి అమాయకుడు ప్రతిదిన్నా విషయాన్ని చతుర్విధోపాయాల ద్వారా అటూ యిటూ చేయగల అక్కినేని కుంభిపాధ్యుడా! కుమారి కృష్ణకుమారి గతంలో శ్రీ అక్కినేని పట్ల ప్రవర్తించిన విధానాన్ని మరిచి యీనాడు "నా సంగతేమి" అంటే ఏమవాలో శ్రీ అక్కినేనికి తెలుసు! పరిశ్రమ ఎలాంటిదో శ్రీ అక్కినేనికి తెలుసు! అంజలీసంస్థ, వినోదా(చందమామ) సంస్థ, భరణీసంస్థ, మొదలగు అన్ని సంస్థలతోను శ్రీ అక్కినేని పరిచయం స్వల్పంగాదు. చాలా క్రొత్త సంస్థలతో వాటికి తగిన పరిచయమూ కాదు. అందుకే శ్రీ అక్కినేని అందరివాడూ! అయితే ఆయన అందరి వాడూ కాదు కూడాను! మంచి పాత్రను యిచ్చినప్పుడు ఆయన యేసంస్థనూ విడువలేదు. తనకే మాత్రము పనికిరాని పాత్ర ఏ సంస్థ యివ్వదలచినా ఒప్పుకోలేదు కూడాను! విజయా వారు కొంత శ్రీ అక్కినేనికి తక్కువ పాత్రలిచ్చినా ఎక్కువగా ఆయన రంజించగలిగారు. యివన్నీ కలిగిన శ్రీ అక్కినేని విదిలనుకుంటే అది అనుకున్నట్లు చేయగలరు, వద్దనుకుంటే ఏం జరిగినా యేమీ చేయలేనట్లు వ్యవహరించనూగలరు! అంతే! ఇది శ్రీ అక్కినేని సంగ్రహ స్వరూపమని నా భావం!

* * *